## క్లుప్తంగా

### తాగు నీటి సమస్య పరిష్కారానికి చర్యలు

**డిచ్‌పల్లి:** మిట్టాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నట్లు ఎంపీవో నిట్టు కిషన్‌రావు తెలిపారు. శుక్రవారం పాఠశాలను సందర్శించిన ఎంపీవో కిషన్‌రావు ఉపాధ్యాయులతో మాట్లాడి సమస్యను తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో ఉన్న చేతి పంపునకు సింగిల్ ఫేజ్ మోటారును బిగించాలని పంచాయతీ కార్యదర్శి నరేష్‌కు సూచించారు. అలాగే పాఠశాలకు మిషన్ భగీరథ నీళ్లు ఇవ్వాలని కార్యదర్శిని ఆదేశించారు.

### మైనారిటీ కమిషన్ చైర్మన్‌కు సన్మానం



**సుభాష్‌నగర్/నిజామాబాద్ నాగారం:** తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన తారీ క్‌అన్సారీని టీఎన్జీవోఎస్ నేతలు, కంఠేశ్వర్ ఆలయ మాజీ చైర్మన్, నుడా డైరెక్టర్లు, బీఆర్ఎస్‌కేవీ నేతలు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువకప్పి పుష్పగుచ్ఛం అందించారు. టీఎన్జీవోఎస్ జిల్లా అధ్యక్షుడు ఆలుక కిషన్, కార్యదర్శి అమృత్‌కుమార్, నాయకులు చిట్టినారాయణరెడ్డి, శేఖర్, శ్రీనివాస్, సుమన్, మైనార్టీ ఉద్యోగులు తదితరులున్నారు.

### చెక్కుల పంపిణీ



**సిరికొండ:** మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, పెద్దవాల్గోట్ సర్పంచ్ గంగాదాసు, ఎంపీటీసీ గంగవ్వ, రైతు బంధు సమితి మండల కన్వీనర్ తిర్మల్, తహసీల్దార్ గఫార్‌మియా, కిషన్‌రెడ్డి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

**బీమా చెక్కు..**



**ధర్పల్లి (ఇందల్వాయి):** గత ఏడాది క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రైతు గంగాధర్ గౌడ్ కుటుంబానికి జనతా బీమా కంపెనీ నుంచి మంజూరైన రూ.లక్ష చెక్కును ఇందల్వాయి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో శుక్రవారం కుటుంబ సభ్యులకు సొసైటీ చైర్మన్ గోవర్దన్ రెడ్డి అందజేశారు. మృతి చెందిన గంగాధర్ గౌడ్‌కు సహకార సంఘంలో క్రాప్‌లోన్ ఉండడంతో బీమా వర్తించిందని చైర్మన్ తెలిపారు. అనంతరం జిల్లాలో ఉత్తమ సీఈవోగా ఎంపికై మంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు తీసుకున్న సహకార సంఘం సీఈవోగా ఉప్పల్వాయి రతన్‌ను పాలకవర్గం సభ్యులు సత్కరించారు. రుణాల రికవరీ, రైతులకు సేవలందించడంలో సీఈవో కృషి చేశారని చైర్మన్ గోవర్దన్ రెడ్డి పేర్కొన్నారు. వైస్ చైర్మన్ మారుతి, డైరెక్టర్లు పాల్గొన్నారు.

### కామర్స్‌లో ఇరువురికి పీహెచ్‌డీ



ఎం.సరిత



ఎస్.స్రవంతి

**తెయూ(డిచ్‌పల్లి):** తెలంగాణ యూనివర్సిటీ కామర్స్ విభాగం పరిశోధక విద్యార్థినులు సరిత, స్రవంతి శుక్రవారం పీహెచ్‌డీ డాక్టరేట్ సాధించారు. తెయూ కామర్స్ ప్రొఫెసర్ యాదగిరి పర్యవేక్షణలో 'ఇన్వెస్ట్‌మెంట్ ఆపర్చునిటీస్ అండ్ ఛాలెంజ్ ఇన్ తెలంగాణ స్టేట్ ఏ స్టడీ' అనే అంశంపై సరిత పరిశోధన చేసి సిద్ధాంత గ్రంథం సమర్పించారు. 'ఇంపాక్ట్ ఆఫ్ టెక్నాలజీ ఆన్ ఫెర్ఫామెన్స్ ఆఫ్ బ్యాంక్ –ఏ కాంపరేటివ్ స్టడీ ఆఫ్ సెలెక్ట్ పబ్లిక్ అండ్ ప్రైవేట్ సెక్టార్ బ్యాంక్స్' అనే అంశంపై స్రవంతి పరిశోధన చేసి సిద్ధాంత గ్రంథం సమర్పించారు. వారిని తెయూ వీసీ రవీందర్, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ విద్యావర్ధిని, అధ్యాపకులు అభినందించారు.

### అన్ని విధాలా అండగా ఉంటాం

**నిజామాబాద్ సిటీ:** నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం ఖానాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త శ్రీకాంత్ కుటుంబాన్ని అన్ని విధాలుగా అండగా ఉంటామని జిల్లా పరిషత్ ఆర్థిక ప్రణాళిక సంఘం సభ్యుడు బాజిరెడ్డి జగన్ హామీ ఇచ్చారు. శ్రీకాంత్ భార్య రజిత కొద్దిరోజులుగా అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. గురువారం ఆమె ఆరోగ్యం క్షీణించి మృతిచెందింది. శుక్రవారం బాజిరెడ్డి జగన్, రజిత మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంతకు ముందు వైద్య సహాయం నిమిత్తం సీఎంఆర్ఎఫ్ కింద రూ.5లక్షలు ఎల్‌వోసీ చెక్కును స్థానిక ఎమ్మెల్యే మంజూరు చేశారు.

# డబుల్‌కు మోక్షమెప్పుడో?

- పునాది దశలోనే ఇళ్ల నిర్మాణాలు
- నిరుపేదల సొంతింటి కల ఆశలు ఆవిరి
- ఎనిమిదేళ్లగా సాగని పనులు



దుబ్బాకలో పునాదుల వద్ద నిలిచిపోయిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలు

**ధర్పల్లి:** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత ఇల్లు లేని నిరుపేద కుటుంబ ఉండకూడదని, ప్రతి నిరుపేదకు అన్ని సౌకర్యాలతో ఇళ్లు నిర్మించాలని ఉద్దేశంతో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ పథకంలో భాగంగా మొదటి విడతలో 100 ఇళ్లు మంజూరు కాగా కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పునాదుల దశలోనే పనులు నిలిచిపోయాయి. ఈ ఇళ్ల నిర్మాణానికి రెండుసార్లు టెండర్లు వేసినా పనులు చేయడానికి కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రాలేదు. వచ్చిన కాంట్రాక్టర్‌కు అధికారులు పనులు అప్పగిస్తే కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పునాది దశలోనే ఇళ్ల నిర్మాణం ఆగిపోయింది.

**మొదటి విడతలో 50 ఇళ్లకు శ్రీకారం**

ధర్పల్లి మండలంలోని దుబ్బాకలో మొదటి విడతలో భాగంగా 100 ఇళ్లు మంజూరయ్యాయి. గ్రామంలో ఉన్న ఖాళీ స్థలంలో 1.05 ఎకరాల భూమిని గ్రామ పెద్దలు అధికారులకు అప్పగించడంతో 2015లో భూమి పూజ చేశారు. ఇళ్ల నిర్మాణానికి పునాదులు తీసి పిల్లర్లను పోసి వదిలేశారు. అప్పటినుంచి ఇప్పటివరకు ఎటువంటి పనులు చేపట్టలేదు. తీసిన గుంతల్లో పశువులు పడి ఇబ్బందులు పడుతున్నాయి. గ్రామ పెద్దలు, నాయకులు డబుల్ ఇళ్ల నిర్మాణం జరగడం లేదని ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్ దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే, ఆ కాంట్రాక్టర్‌తో మాట్లాడి నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని ఆదేశించారు. కానీ అక్కడ మాత్రం ఎలాంటి పనులు జరగడం లేదు.

**కిరాయికి ఉంటున్నాం**



మాకు ఉండటానికి సొంత ఇల్లు లేదు. ఎన్నో ఏళ్ల నుంచి కిరాయికి ఉంటూ జీవిస్తున్నాం. బీడీలు చుట్టగా వచ్చిన డబ్బులతోనే ఇంటి కిరాయి కట్టుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాను. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి నిర్మాణ పనులను పూర్తి చేసి ఇళ్లు ఇవ్వాలని కోరుతున్నాం.

–మొచ్చె పద్మ, దుబ్బాక

**సొంతిల్లు కలగానే మిగిలింది**



మా గ్రామంలో ఇళ్ల నిర్మాణం నిలిచిపోవడంతో సొంతిల్లు కలగానే మిగిలింది. సొంతిల్లు లేకపోవడంతో కూలి పని చేసుకుంటూ వచ్చిన డబ్బులతో కిరాయి ఉంటూ జీవిస్తున్నాం. సీఎం కేసీఆర్ పేదలకు డబుల్ బెడ్ రూం ఇస్తామని చెప్పడంతో మాకు కూడా ఇల్లు వస్తుందనే ఆశ ఉండేది.

– శోభ, దుబ్బాక

## రోటరీ క్లబ్ ఆరోగ్య శిబిరాలకు చేయూత



మహిళా అధికారులను సన్మానిస్తున్న క్లబ్ సభ్యులు

**నిజామాబాద్ సిటీ:** రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే ఆరోగ్య శిబిరాలకు తమ వంతు తోడ్పాటు అందిస్తామని నిజామాబాద్ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ ఇందిర అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం రోటరీ క్లబ్(నిజామాబాద్) ఆధ్వర్యంలో స్థానిక బర్కత్‌పుర రోటరీ కార్యాలయంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ ఇందిర, రోటరీ సభ్యులు బ్లూమింగ్ బర్డ్స్ పాఠశాల కార్యదర్శి ప్రసన్నకుమారిలను రోటరీ పాలకవర్గం మెమొంటో శాలువాతో సత్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిరా మాట్లాడుతూ..నిజామాబాద్ రోటరీ క్లబ్ సేవా కార్యక్రమాలు అద్భుతంగా ఉన్నాయని, వారి సేవలకు తోడు మావంతు సహాయ సహకారాలు, తోడ్పాటునందిస్తామన్నారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు సతీష్ సాహు మాట్లాడుతూ.. వచ్చేవారంలో శ్రద్ధానంద్ గంజిలో ఉచిత మెగా ఆరోగ్య శిబిరం, అలాగే బర్కత్‌పుర రోటరీ కార్యాలయంలో డైలీ క్లినిక్‌ను నిర్వహించబోతున్నామని తెలిపారు. అనంతరం ప్రసన్న కుమారి మాట్లాడారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రధాన కార్యదర్శి విశాల్ ఆకుల, సభ్యులు ఇంగు రాజేశ్వర్, శ్రీనివాస్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

### మైనారిటీ కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు



**మోపాల్:** మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లత, ఎంపీడీవో లింగం ఆధ్వర్యంలో 2022–23 సంవత్సరానికి మైనార్టీ కార్పొరేషన్ రుణాలకు సంబంధించి ఇంటర్వ్యూలను శుక్రవారం నిర్వహించారు. మూడు యూనిట్లగాను 147 దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీవో తెలిపారు. ఇంటర్వ్యూలకు 38 మంది దరఖాస్తుదారులు హాజరయ్యారని, ముగ్గురు లబ్ధిదారులను ఎంపిక చేశామని ఆయన తెలిపారు.

## ప్రజాసమస్యలపై బాధ్యతగా వ్యవహరించాలి



మాట్లాడుతున్న మోపాల్ ఎంపీపీ లత

**మోపాల్:** మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. వ్యవసాయం, పౌరసరఫరాలు, వైద్య ఆరోగ్య, అటవీశాఖ, పశుసంవర్ధక శాఖ, గ్రామ పంచాయతీ, మహిళ సమాఖ్య, రెవెన్యూ శాఖలపై సభ్యులు చర్చించారు. ఆయా శాఖల అధికారులు నివేదికలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎంపీపీ లత మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికి చేర వేసే బాధ్యత అధికారులదేనని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సభ్యులు అడిగిన ప్రశ్నలు, సందేహాలను అధికారులు నివృత్తి చేశారు. సమావేశంలో తహసీల్దార్ లత, ఎంపీడీవో లింగం, ఎంపీటీసీలు, సర్పంచులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

### హైదరాబాద్ తరలిన ప్రజాపంథా నాయకులు



**సిరికొండ:** మండలానికి చెందిన సీపీఐఎంఎల్ ప్రజాపంథా పార్టీ నాయకులు హైదరాబాద్‌కు శుక్రవారం తరలివెళ్లారు. హైద్రాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే రాయల సుభాష్ చంద్ర బోస్ 7వ వర్ధంతిలో పాల్గొనడానికి వారు వెళ్లారు. పార్టీ నాయకులు రామకృష్ణ, బాబన్న, సాయారెడ్డి, రమేష్, లింబాద్రి, రాములు, అనీస్ వెళ్లారు.

## న్యాయవాదులకు వైఎస్సార్‌టీపీ నేతల మద్దతు



దీక్షలో పాల్గొన్న వైఎస్సార్‌టీపీ నాయకులు

**ఖలీల్‌వాడి:** యువ న్యాయవాదిపై పోలీసుల దాడిని నిరసిస్తూ, జిల్లా కోర్టు ఎదురుగా న్యాయవాదులు చేస్తున్న ధర్నాకు శుక్రవారం వైఎస్సార్‌టీపీ నిజామాబాద్ అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గ కో–ఆర్డినేటర్ బుస్సాపూర్ శంకర్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ప్లకార్డులు పట్టుకొని నిరసన తెలిపారు. శంకర్ మాట్లాడుతూ.. న్యాయవ్యవస్థను కాపాడే న్యాయవాదులకే ఈ ప్రభుత్వంలో రక్షణ లేకుంటే ఇంకా ఎవరికి రక్షణ ఉంటుంది అని ప్రశ్నించారు. న్యాయవాదులకు న్యాయం జరిగే వరకు తోడుగా ఉంటామన్నారు. నాయకులు మోహన్ నాయక్, అంకార్ గణేష్ పాల్గొన్నారు.

### కేటీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యేలు



**నిజామాబాద్‌నాగారం:** రాష్ట్ర మంత్రి కేటీఆర్‌ను ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తాలు మర్యాదపూర్వకంగా శుక్రవారం కలిశారు. నియోజకవర్గాలకు సంబంధించిన సమస్యలపై చర్చించారు.

### 27, 28వ తేదీల్లో జాతీయ సదస్సు



**తెయూ(డిచ్‌పల్లి) :** తెయూ ఎడ్యుకేషన్ క్యాంపస్, సారంగపూర్‌లోని బీఈడీ కళాశాలలో ఈ నెల 27, 28వ తేదీల్లో రెండు రోజుల జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఏ మహేందర్ తెలిపారు. శుక్రవారం తన ఛాంబర్‌లో జాతీయ సదస్సు బ్రోచర్స్‌ను వీసీ ప్రొఫెసర్ డి.రవీందర్ ఆవిష్కరించారు. 'జాతీయ విద్యా విధానం – 2020, అవకాశాలు – సవాళ్లు' అనే అంశంపై ఈ సదస్సు జరుగుతుందన్నారు. బ్రోచర్ ఆవిష్కరణలో ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ విద్యావర్ధిని, అసిస్టెంట్ రిజిస్ట్రార్ విజయలక్ష్మి, అధ్యాపకులు పాల్గొన్నారు.

### 'కేసీఆర్ ప్రధాని కావాలి'

**ధర్పల్లి(ఇందల్వాయి) :** సీఎం కేసీఆర్ ప్రధాని కావాలని రూప్లా నాయక్ తండాకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త బాదావత్ రమేష్ నాయక్ చేపట్టిన పాదయాత్ర శుక్రవారం ముగిసింది. ఇందల్వాయి మండలం నుంచి చేపట్టిన పాదయాత్ర శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌కు చేరుకోవడంతో ముగిసింది. రమేష్‌నాయక్‌ను తెలంగాణ భవన్‌లో ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ అభినందించారు. డీసీఎంఎస్ చైర్మన్ సంబరి మోహన్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సత్యనారాయణ ఉన్నారు.

## సావిత్రిబాయిని ఆదర్శంగా తీసుకోవాలి



సిరికొండ సత్యశోధక్ పాఠశాలలో సావిత్రిబాయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

మహిళల విద్యాభివృద్ధి, హక్కుల కోసం కృషి చేసిన తొలి తరం మహిళా ఉద్యమకారిణి, సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని వక్తలు అన్నారు. శుక్రవారం జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల సావిత్రిబాయి వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఆమె చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. – ఖలీల్‌వాడి/నిజామాబాద్‌అర్బన్/ సిరికొండ



ఐటీఐ కాలేజీలో సావిత్రిబాయి విగ్రహానికి పూలమాల వేస్తున్న వైఎస్సార్‌టీపీ నేతలు

## విద్యార్థులు కష్టపడి చదవాలి



**ధర్పల్లి :** విద్యార్థులు కష్టపడి చదివి లక్ష్యాన్ని చేరుకోవాలని ఎస్సై వంశీకృష్ణారెడ్డి అన్నారు. ధర్పల్లిలోని లిటిల్ హార్ట్స్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల కరస్పాండెంట్ శ్రీకాంత్, డైరెక్టర్లు లాబిశెట్టి మహేష్, నర్సయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అటెన్షన్ ప్లీజ్..

### నాసిరకంగా డివైడర్ల పనులు

నగరంలో రూ.లక్షలు వెచ్చించి రహదారి మధ్యలో డివైడర్లు నిర్మిస్తున్నారు. కానీ ఇప్పటి వరకు ఒక్కరోజు కూడా వీటికి నీళ్లు పోసిన దాఖలాలు లేవు. దీంతో పలుచోట్ల సిమెంట్ పెచ్చులూడుతోంది. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంగా పనులు చేస్తున్నారనే దానికి ఇది నిదర్శనం.

– నిజామాబాద్‌నాగారం



లక్ష్మీప్రియనగర్ వద్ద డివైడర్‌కు నీరు పట్టకపోవడంతో పెచ్చులూడుతున్న దృశ్యం

ప్రశ్నించాల్సిన అధికారి పేరు: రమేష్, ఈఈ, ఆర్ అండ్ బీ

ఫోన్ నంబర్ : 94408 18093

## సమాన హక్కుల కోసం స్త్రీలు ఉద్యమించాలి



మాట్లాడుతున్న రచయిత్రి డాక్టర్ అమృతలత



రిటైర్డ్ మహిళ ఉద్యోగులను సన్మానిస్తున్న దృశ్యం

- ప్రముఖ విద్యావేత్త డాక్టర్ అమృతలత

**నిజామాబాద్‌నాగారం:** సమాన హక్కుల కోసం మహిళలుఉద్యమించాలని ప్రముఖ విద్యావేత్త, రచయిత్రి డాక్టర్ అమృతలత పేర్కొన్నారు. తెలంగాణ ఆల్ పెన్షనర్స్– రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం న్యూ అంబేద్కర్ భవనంలో జరిగిన మహిళా దినోత్సవం సందర్భంగా పెన్షనర్ల కుటుంబ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా ఆమె హాజరై మాట్లాడారు. మహిళలు రాణించేందుకు పురుషులు కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సమాజంలో సగభాగమని మాటల వరకే పరిమితం కాకుండా ఆచరణలో అమలయ్యే విధంగా చూడాలని, అన్ని అడ్డంకులను అధిగమించి ముందుకు రావాలన్నారు. ప్రత్యేక అతిథిగా హాజరైన యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ లింగాల అరుణ మాట్లాడుతూ.. మహిళలను నిర్ణయాధికారాల్లో భాగస్వాములు చేసినప్పుడే దేశాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. వివిధ రంగాల్లో కృషి చేసిన మహిళలను ఘనంగా సన్మానించారు. సంఘం జిల్లా అధ్యక్షులు రామ్మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి మదన్‌మోహన్, కోశాధికారి ఈవీఎల్ నారాయణ, సుదర్శన్ రాజ్, ముత్తారం నరసింహస్వామి, ప్రసాద్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## సమాచారం..

### నేడు నగరంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

**నిజామాబాద్‌నాగారం:** నగరంలో విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టౌన్ ఏడీఈలు చంద్రశేఖర్, తోట రాజశేఖర్, వీరేశంలు శుక్రవారం తెలిపారు. సబ్‌స్టేషన్లల్లో మరమ్మతుల కారణంగా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. పవర్ హౌస్, మిర్చి కాంపౌండ్, తిలక్ గార్డెన్, న్యూ కలెక్టరేట్, దుబ్బ , న్యూ హౌసింగ్ బోర్డ్, సుభాష్ నగర్, అర్సపల్లి, వినాయక నగర్, బోర్గాం విద్యుత్ ఉప కేంద్రాలలో మరమ్మతులు ఉంటాయన్నారు.

### శ్రీకృష్ణ మందిరంలో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

**డిచ్‌పల్లి:** మిట్టాపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీకృష్ణ మందిరంలో శనివారం నుంచి మూడు రోజుల పాటు విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు నిర్వహించనున్నట్లు సర్పంచ్ తేలు గణేష్, ఎంపీటీసీ బాల గంగాధర్, ఆలయ, వీడీసీ సభ్యులు, గ్రామ గల్ఫ్ కమిటీ సభ్యులు తెలిపారు. సుమారు రూ.80 లక్షల వ్యయంతో నిర్మించిన ఈ మందిరంలోకి శ్రీకృష్ణుడి విగ్రహాన్ని రాజస్థాన్ నుంచి ప్రత్యేకంగా తెప్పించినట్లు వారు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా శనివారం(11న) యాజ్ఞికులు మద్రిపల్లి శ్రీధరాచార్యుల పర్యవేక్షణలో విగ్రహ గ్రామ ప్రదక్షిణం, సోమవారం(13న) ధ్వజస్తంభ, విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు.

### వేపచెట్లకు పురుగు మందు పిచికారీ

**డిచ్‌పల్లి:** మండలంలోని ఘన్‌పూర్‌లో ఉన్న వేపచెట్లు ఇటీవల గుర్తు తెలియని వైరస్ సోకి ఎండిపోతున్నాయి. గ్రామస్తులు ఈ విషయాన్ని అంకుష్ గోశాల నిర్వాహకులకు తెలియజేయడంతో శుక్రవారం వారు ప్రత్యేక ట్యాంకు ఉన్న ట్రాక్టర్‌పై వచ్చి ఎండుతున్న వేప చెట్లకు పురుగు మందును పిచికారీ చేశారు.

### బంగారం ధరలు (10గ్రాములు)

| | | | |
|---|---|---|---|
| 24 క్యారెట్స్ | 56,650 | వెండి (కిలో) | 67,854 |
| 22 క్యారెట్స్ | 52,214 | – నిజామాబాద్ బిజినెస్ | |

### కూరగాయల ధరలు (రూ.)

| | హోల్‌సేల్ | రిటైల్ | | హోల్‌సేల్ | రిటైల్ |
|---|---|---|---|---|---|
| టమాట | 12 | 25 | క్యాప్సికం | 30 | 50 |
| బెండకాయ | 50 | 70 | గాజరుగడ్డ | 12 | 25 |
| బీరకాయ | 50 | 70 | పచ్చిమిర్చి | 25 | 40 |
| దొండకాయ | 25 | 40 | దోసకాయ | 10 | 20 |
| బీర్నీసుకాయ | 35 | 50 | ఆలుగడ్డ | 15 | 30 |
| కాకరకాయ | 40 | 60 | గోబిగడ్డ | 10 | 20 |
| వంకాయ | 10 | 20 | గోబిపువ్వు | 15 | 30 |
| పాలకూర | 10 | 20 | బీట్‌రూట్ | 20 | 40 |
| మెంతికూర | 25 | 50 | గోరు చిక్కుడు | 50 | 70 |
| కొత్తిమీర | 15 | 30 | చిక్కుడుకాయ | 50 | 70 |
| పుదీనా | 20 | 40 | | | |

– ఇందూరు

### మాంసం ధరలు (రూ.)

| | | | |
|---|---|---|---|
| చికెన్ | ధరలు (కిలోకు) | డ్రెస్సిడ్ | 220 |
| | | లైవ్ | 180 |
| స్కిన్‌లెస్ | 260 | మటన్ | 750 |

### వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



**ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏపియన్)**

స్క్రీన్–1– బలగం– 1.40, 7.30
ఆర్.ఆర్.ఆర్. (తెలుగు)–10.10 సార్– 4.30,10.20
స్క్రీన్–2– తు జూఠి మై మక్కార్(హిందీ)10.25
65–ఇంగ్లీష్–2డీ–10.50,1.45 4.40,10.40
ఆర్ఆర్ఆర్–(తెలుగు)– 7.00
స్క్రీన్–3– తు జూఠి మై మక్కార్(హిందీ) 1.30, 4.35, 7.40, 10.45

**పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)**

స్క్రీన్–1– తు జూఠి మై మక్కార్(హిందీ) 11.40,3.10 ,6.40,10.10
స్క్రీన్–2 – తు జూఠి మై మక్కార్(హిందీ) 9.50,1.20,10.40
బలగం–4.50 సార్ –1.50, 7.40
స్క్రీన్–3– 65 (తెలుగు) – 11.15
దోచేవారెవరు రా –1.30 టాక్సీ–4.05
ఆర్ఆర్ఆర్ (తెలుగు) – 6.50
స్క్రీన్–4– సీఎస్ఐ సమతా–(తె),1.50
స్క్రీమ్–6(ఇంగ్లీష్) – 4.40, 9.40
65(ఇంగ్లీష్)–7.25

| | |
|---|---|
| దేవి | సార్ |
| నటరాజ్ | 65 |
| లలితామహల్ | ఆర్.ఆర్.ఆర్ |
| విజయ్ | బలగం |